పి.వి.బి. శ్రీరామమూర్తి

# ఆనందరావా - అశ్వయానం

సాయంకాలం గూటికి చేరే కాకుల్లా పిల్లలు అస్తవ్యస్తంగా గంతు లేస్తూ కేకలేస్తున్నారు. ఆఫీసురూంలో కూర్చున్న ప్రధానోపాధ్యాయులు గిరీశం బయటకొచ్చి "ఏంటీ గోల? ఏమయింది?" కేకలేసారు.

గిరీశం కేకకి పిల్లలు ఉండేలు దెబ్బతిన్న కాకుల్లా ఒక్కొక్కరూ ఒక్కో ప్రక్కకు పరుగులు తీసారు.

"ఏమయింది? ఏయ్, ఏయ్ ప్రసాద్, ఏంటయింది?" అన్నారు ఒక విద్యార్థిని ఉద్దేశించి.


"గాడిదని తెచ్చి ఎవరో వాలీబాల్ పోల్ దగ్గర చింతచెట్టు నీడలో కట్టారండీ!"

"గాడిదా? ఏంటీ రాజశేఖరూ. గాడిదనెవరు కట్టారు?"

"గాడిద కాదండీ, గుర్రమండీ!"

"గుర్రమా? ఎవరైనా వీటివిద్యలు చెయ్యటానికొచ్చారా? అయినా యీ పిల్లలకి గాడిదకీ. గుర్రానికీ తేడా తెలీకుండా పోతున్నదేంటి?"

"నిజమే సార్! అయిదు గంటలకు లేచి ప్రయివేటు కెళ్ళి - మళ్ళీ స్కూలు కొచ్చి - తిరిగి ప్రయివేటు కెళ్ళి పది గంటలకింటికొచ్చే పిల్లలకి గాడిదలకీ గుర్రాలకీ తేడాలెలా తెలుస్తాయండీ!" అటెండరు రాజశేఖర్ తన సహజ ధోరణిలో అతి చనువుతో మాట్లాడ్డం హెడ్మాస్టర్‌కి అంతగా రుచించలేదు.



"సర్లే. ఇంతకీ ఆ గుర్రాన్ని తెచ్చి అక్కడ కట్టిందెవరు?"

"మన గుమస్తా ఆనందరావు గారు"

"ఆనందరావా? ఆనందరావు గుర్రం తెచ్చి కట్టటమేంటి?"

"అవున్సార్! బండి అమ్మేసి, రాకపోకలకి గుర్రం కొనుకున్నారు. అదేవెూ పిల్లలనుకున్నట్టు గాడిదలాగానే ఉంటుంది"

హెడ్ మాస్టర్ ఆనందరావు సీటు దగ్గరకెళ్ళి "ఏంటోయ్, ఆనందం, గుర్రంతో వస్తున్నావా? బండమ్మేసావా? నీకేమన్నా మతిపోయిందా? గుర్రం స్వారీ నేర్చుకున్నావా?" ఒకదాని వెనకాల మరో ప్రశ్నను సంధిస్తూ - ప్రశ్నల వర్షం కురిపించాడు.

"అవున్సార్! బండి కొనేముందు పాతిక వేలు బ్యాంకు బ్యాలన్స్ ఉండేది ఇప్పుడు పాతిక వేలు అప్పుతేలింది"

"ఏం? ఎందుకని? ఎలా?"

"ఎలా అంటే ఏం చెప్పేదిసార్, పెట్రోలికీ. మదుపులకీ బ్యాంకు బ్యాలన్స్ పోగా పాతిక వేలు అప్పు మిగిలింది" అన్నాడు.

గిరీశం వ్యంగ్యంగా నవ్వుకుంటూ వెళ్ళిపోయాడు.

ఆనందరావుకి మనసు తృప్తిగా ఉంది.

అతన్నెవ్వరూ బండి అడగరింక. ఎవరూ దిగబెట్టమనరు, మీ వెనకాల కూర్చుంటామనరు.

కొంచెం వెనక్కి వెళ్ళినట్లయితే

ఓ రోజు న్యూస్ పేపరు తిరగేస్తున్న అనంతలక్ష్మి "ఏమండోయ్! శుభవార్త!" అంది. అనంతలక్ష్మి అలా అనగానే కొడుకూ, కూతురు గబగబా వచ్చి "ఏంటీ, అమ్మా!" అన్నారు. ఆనందరావు "ఏమయిందోయ్?" అంటూ వచ్చాడు.

"ఇన్నాళ్ళూ నా మాట కాదంటూ వచ్చారు. ఇప్పుడిహ కాదనటానికి కుదర్దు. అదిగో ఇది చూడండి. వెయ్యరూపాయిలు మదుపు పెడితే పెద్దబండి ఇస్తాడంట. నెలకి సులభ వాయిదాల మీద అప్పు తీర్చుకోవచ్చంట" అనగానే.

"డాడీ. డాడీ! బండి కొనండి డాడీ.... మా ఫ్రెండ్ వాళ్ళ డాడీ రోజూ తన బండి మీదే స్కూలుకి దిగబెడతుంటారు. మీరు సైకిలు మీదనో, రిక్షా మీదనో నన్ను పంపుతుంటే మాకెంతో అవమానంగా ఉంటోంది" కోరస్‌గా అన్నారు కొడుకూ, కూతురు.

బుర్రకి మరి రెండో ఆలోచనకీ తావివ్వలేదు వాళ్ళు.

ఆనంతలక్ష్మి ఇంట్లో కెళ్ళి, "ఇదిగో వెయ్యిరూపాలయిలు. నా ఖర్చులకిచ్చిన దాంట్లో మిగిల్చి ఉంచినవి. వెంటనే వెళ్ళి ఆలస్యం చేయకుండా బండి తెచ్చేయండి!" అని ఆనందరావు బండి కొనటానికి కెళ్తున్నప్పుడు అనంతలక్ష్మి దుశ్శకునాలు ఎదురవకుండా తనే భర్తకెదురుగా నిల్చుంది. వెళ్ళగానే పనయిపోవటంతో అనంతలక్ష్మి ఎదురు రావటం మంచి శకునమే అనుకున్నాడు గానీ, ఈ తరువాత ఎదురైన కష్టాలు అనుభవి స్తున్నపుడు అనంతలక్ష్మి రోజూ అలా ఎదుర్రావటం మీద సందేహం కలిగింది.

మొత్తం మీద బండికొనేసాడు. ఆనందరావూ ఏభయి సంవత్సరాల వయస్సులో ఓ బండి (కల) వాడయ్యాడు. బండితో ఆనందరావు స్కూలుకెళ్ళేసరికి గిరీశం ముఖం నిన్నటి గులాబీలాగయి పోయింది.

"ఏంటోయ్. బండంత అవసరమా?" ఆ మాటకి ఆనందం మనస్సు చివుక్కుమంది.

"పిల్లలు గోల చేసేస్తున్నారండీ. బండి కొనమని"

"ఏంటీ? వాళ్ళు హెలికాప్టర్ కొనమంటారు. కొనేస్తావా?" వ్యంగ్యంగా అన్నాడు.

ఆనదరావుకి గొప్ప కోపం వచ్చింది అయినా సుపీరియర్ ముందు ఏం ఎదురు తిరిగినా ప్రమాదమే కదా?" అని మిన్నకున్నాడు.

గిరీశం కోపానికి కారణం లేకపోలేదు.

అతడికి బండి భయం. అతని జాతకంలో 'బండి గండం' ఉందంటాడు. నిజానికతనికి సైకిలే రాదు. అతనికి పూర్తిగా విరుద్ధం అతని కొడుకు. పెద్ద బండేకాదు. జీపు, కారు డ్రైవింగ్ కూడా నేర్చుకుని, డ్రైవింగ్ లైసెన్సు సంపాదించేశాడు. హెడ్మాష్టరుగా ఉంటూతనకే బండి లేదే, మరి బోడి 'గుమాస్తా గాడికి బండేమిటి?' అనేది అతని అక్కసు. కానీ వెంటనే తమాయించుకుని ముఖానికి నవ్వు కోటింగేసుకుని - "ఆనందూ! బండి కొన్నావు. భూతశాంతి చెయ్యాలోయ్. మరి ఏక్సిడెంట్లూ, అవీ లేకుండా బండి ప్రయాణం సజావుగా సాగాలిగా!" అన్నాడు.

అతని అనశకునపు పలుకులకు స్టాఫంతా తిట్టుకున్నారు. ఆనందరావు 'అతని సంతోషమే తన సంతోషంగా' భావించి

అయిదొందలు సమర్పించుకొని అద్భుతమైన విందు సమర్పించుకున్నాడు.

ఆ మర్నాడు హెడ్మాష్టరు బొబ్బిలిలో జరిగే హెడ్మాష్టర్ల సమావేశానికి హాజరవ్వాలి. రానుపోను నలభై కిలోమీటర్లు "ఆనందూ! రేపు హెడ్మాష్టర్ల కాన్ఫరెన్స్ కెళ్ళాలి నేను"

"అవున్సార్, అన్నీ రెడీ చేశాను."

"ఇద్దరం వెళ్దాం నువ్వూ రావాలి"

"అలాగే సార్!"

ఆ మర్నాడు స్కూలుకొస్తూనే "అన్నీ రెడీయేనా?" అన్నారు.

"రెడీయే సార్!"

"సరే పద, బండి తియ్యి"

"బండి తేలేదు సార్. క్యాంప్ ఉంది కదాని"

"బండి మీద పోదాం. వెధవ బస్సు. దాని కోసం వెయిటింగ్ ఏవడు చేస్తాడు బోడి?"

ఆనందరావుకి గొంతులో వెలక్కాయపడింది. వెళ్ళి బండి తీసుకొచ్చాడు. టీ.ఏ, డీ.ఏ లు వస్తాయి కదా, ఇచ్చేస్తాడులే, అనుకున్నాడు బొబ్బిలి కాన్ఫరెన్స్ కెళ్ళి వచ్చేసాడు. అందరిముందూ ఆనందరావు డ్రైవింగ్ గురించి తెగ పొడిగేసాడు. డబ్బులు ఊసు మాత్రం ఎత్తనేలేదు.

"ఆనందూ! ఒక పని చెయ్యాలోయ్"

"చెప్పండి సార్!"

"నేనూ స్కూలుకి నడిచి వస్తుంటే దారిలో ఎవరో అడ్డుతగుల్తున్నారు అందుకు నువ్వేం చేస్తావంటే...." అని ముక్కుమీద వేల్తో రాసుకుని వేలు ముక్కుకి అటూ, ఇటూ తిప్పి - "స్కూలు కెళ్ళేముందు మా ఇంటికొచ్చేస్తూండు. ఇద్దరం కలిసి వచ్చేద్దాం!"

అక్కణ్ణుంచి అదో తద్దినం అయిపోయింది.

ఒక రోజు పిల్లల్ని స్కూలుకి దిగబెట్టి-బజారికి వెళ్ళి పని చూసుకొని రావటం. అనంతలక్ష్మిని కోవెలకి దిగబెట్టి వచ్చేసరికి స్కూలు టైం దాటి పోయింది. హెడ్మాష్టరు వెళ్ళిపోయి ఉంటారని తిన్నగా స్కూలుకెళ్ళిపోయాడు. గిరీశం నిప్పులు తొక్కిన కోతి అయ్యాడు. అంతేకాదు కల్లుతాగి నిప్పులు తొక్కిన కోతి అయ్యాడు.

"నీకోసం నేనెంతని ఎదురు చూడ్డం? సమయానికి రావటం తెలీదు? నువ్వు రాలేను అంటే నేను నడిచి తగలబడేవాణ్ణి కదా!" అన్నప్పుడు మాత్రం ఆనందరవు విచారించాడు. నిజంగా తను ముందుగా కబురంపితే నడిచి 'తగలబడే' వాడంటే తన పీడా విరుగుడై ఉండేది కదా? ఎంత పనై పోయింది? అనుకున్నాడు.

బండి కొన్న రెండు నెలల్లో అతనికి 'బండి వైరాగ్యం' వచ్చేసింది పై అంతస్తులో అనంతలక్ష్మి స్నేహితురాలి తల్లి తెల్లారి (ట్రైన్) కోర్బాకి వెళ్ళాలి. రిక్షాల్లేవు - అంటే వీధిలోకి రావటం లేదని బ్రతిమిలాడింది - ఆమెను దిగబెట్టి రమ్మనమని. ఆవిడ ఆవకాయజాడీ, చీపురుకట్టలు, మిరపకాయుల బస్తాతో బయలుదేరింది. అవకాయ జాడీ ఆవిడ పట్టుకుంది. చీపురుకట్టలు రెండూ ప్రక్కలా బిగించి కట్టి ఆ చీపురుకట్టల ధూళి కళ్ళలో పడటం దానికి తోడు ఆవిడ మిరపకాయల బస్తా అతని ముందు పెట్టిందేమో, దాంతో దగ్గు, తుమ్ములూ!

"మామ్మగారూ! చెయ్యి తియ్యండి. వెనకాల సీటును గట్టిగా పట్టుకొండి!" అన్నా - ఆమె విన్లేదు. "నాకు భయంరా నాయనా!" అంటూ మరింత గట్టిగా పట్టుకుంది.

అయిదొందలు సమర్పించుకొని అద్భుతమైన విందు సమర్పించుకున్నాడు.

ఆ మార్నాడు హెడ్మాష్టరు బొబ్బిలిలో జరిగే హెడ్మాష్టర్ల సమావేశానికి హాజరవ్వాలి. రానుపోను నలభై కిలోమీటర్లు "ఆనందూ! రేపు హెడ్మాష్టర్ల కాన్ఫరెన్స్ కెళ్ళాలి నేను"

"అవున్సార్, అన్నీ రెడీ చేశాను."

"ఇద్దరం వెళ్దాం నువ్వూ రావాలి"

"అలాగే సార్!"

ఆ మర్నాడు స్కూలుకొస్తూనే "అన్నీ రెడీయేనా?" అన్నారు.

"రెడీయే సార్!"

"సరే పద, బండి తియ్యి"

"బండి తేలేదు సార్. క్యాంప్ ఉంది కదాని"

"బండి మీద పోదాం. వెధవ బస్సు. దాని కోసం వెయిటింగ్ ఏవడు చేస్తాడు బోడి?"

ఆనందరావుకి గొంతులో వెలక్కాయపడింది. వెళ్ళి బండి తీసుకొచ్చాడు. టీ.ఏ, డీ.ఏ లు వస్తాయి కదా, ఇచ్చేస్తాడులే, అనుకున్నాడు బొబ్బిలి కాన్ఫరెన్స్ కెళ్ళి వచ్చేసాడు. అందరిముందూ ఆనందరావు డ్రైవింగ్ గురించి తెగ పొడిగేసాడు. డబ్బులు ఊసు మాత్రం ఎత్తనేలేదు.

"ఆనందూ! ఒక పని చెయ్యాలోయ్"

"చెప్పండి సార్!"

"నేనూ స్కూలుకి నడిచి వస్తుంటే దారిలో ఎవరో అడ్డుతగుల్తున్నారు అందుకు నువ్వేం చేస్తావంటే...." అని ముక్కుమీద వేల్తో రాసుకుని వేలు ముక్కుకి అటూ, ఇటూ తిప్పి - "స్కూలు కెళ్ళేముందు మా ఇంటికొచ్చేస్తూండు. ఇద్దరం కలిసి వచ్చేద్దాం!"

అక్కణ్ణుంచి అదో తద్దినం అయిపో యింది.

ఒక రోజు పిల్లల్ని స్కూలుకి దిగబెట్టి-బజారికి వెళ్ళి పని చూసుకొని రావటం. అనంతలక్ష్మిని కోవెలకి దిగబెట్టి వచ్చేసరికి స్కూలు టైం దాటి పోయింది. హెడ్మాష్టరు వెళ్ళిపోయి ఉంటారని తిన్నగా స్కూలుకెళ్ళి పోయాడు. గిరీశం నిప్పులు తొక్కిన కోతి అయ్యాడు. అంతేకాదు కల్లుతాగి నిప్పులు తొక్కిన కోతి అయ్యాడు.

"నీకోసం నేనెంతని ఎదురు చూడ్డం? సమయానికి రావటం తెలీదు? నువ్వు రాలేను అంటే నేను నడిచి తగలబడేవాణ్ణి కదా!" అన్నప్పుడు మాత్రం ఆనందరవు విచారించాడు. నిజంగా తను ముందుగా కబురంపితే నడిచి 'తగలబడే' వాడంటే తన పీడా విరుగుడై ఉండేది కదా? ఎంత పనై పోయింది? అనుకున్నాడు.

బండి కొన్న రెండు నెలల్లో అతనికి 'బండి వైరాగ్యం' వచ్చేసింది పై అంతస్తులో అనంతలక్ష్మి స్నేహితురాలి తల్లి తెల్లారి (ట్రైన్) కోర్వాకి వెళ్ళాలి. రిక్షాల్లేవు - అంటే వీధిలోకి రావటం లేదని బ్రతిమిలాడింది - ఆమెను దిగబెట్టి రమ్మనమని. ఆవిడ ఆవకాయజాడీ, చీపురుకట్టలు, మిరపకాయల బస్తాతో బయలుదేరింది. ఆవకాయ జాడీ ఆవిడ పట్టుకుంది. చీపురుకట్టలు రెండూ ప్రక్కలా బిగించి కట్టి ఆ చీపురుకట్టల ధూళి కళ్ళలో పడటం దానికి తోడు ఆవిడ మిరపకాయల బస్తా అతని ముందు పెట్టిందేమో, దాంతో దగ్గు, తుమ్ములూ!

"మామ్మగారూ! చెయ్యి తియ్యండి. వెనకాల సీటును గట్టిగా పట్టుకొండి!" అన్నా - ఆమె విన్లేదు. "నాకు భయంరా నాయనా!" అంటూ మరింత గట్టిగా పట్టుకుంది.

చుట్టు పక్కలెవరికి బండి కావలసినా 'ఆనందరావుగారూ! జెస్ట్ ఫైవ్ మినిట్స్‌లో ఇచ్చేస్తా. మా అత్తగారిని దిగబెట్టాలి!' అనొకరు, 'ఇంకేదో పనుందని' ఇంకొకరూ! పాపం అసలే ఆనందరావు అమాయక చక్రవర్తేమో కాదనలేక పోయేవాడు.

ఓసారి హెడ్మాష్టరుని తీసుకురావటానికి ఇంటికెళ్ళాడు. హెడ్మాష్టరు కొడుకు "అంకుల్, స్టేషన్‌కెళ్ళాలి. మా ఫ్రెండ్ వస్తాడు. రిసీవ్ చేసుకోవాలి! బండివ్వరా!" అన్నాడు.

ఆనందరావు గుటకలు మింగాడు.

"పోనీలే, నడిచెళ్ళిపోదాం మనం. వాడు సరదా పడుతున్నాడు. కాదంటే చిన్న బుచ్చుకుంటాడు ఏమంటావు?" అన్నాడు. ఆనందరావు అనుమతి లేకుండానే అతను టేబులు మీద పెట్టిన బండి తాళాలు కొడుక్కిచ్చేశాడు గిరీశం. ఆనందరావుకి కన్నీటి పర్యంతం అయింది.

సాయంత్రం నాలుగు అవుతుండగా బండి తాళాలు ఆనందు చేతికొచ్చాయి. బండి కొంత దూరం వెళ్ళేనరికి వెళ్ళనని మొరాయించింది. రిజర్వ్‌లో ఉందేమో అనుకున్నాడు. 'నిన్ననే టాంకు నిండా పెట్రోల్ పోయించానే, అనుకొని మూత ఓపెన్‌చేసి చూస్తే ఇంకేముంది? పెట్రోలు ఒక్క చుక్క లేదు. బండికి తలను బాదుకోవాల నిపించింది.

పావం, ఆనంద్ ఏ ముహూర్తాన బండికొన్నాడో గానీ - ఆ తరువాత రెండు సార్లు ధరలు పెరిగాయి. ఇది చాలదూ అన్నట్లు హెల్మెట్ తప్పక పెట్టుకోవాలనే రూలు. స్కూల్లో ఏ పని చెయ్యలన్నా ఎక్కడికెళ్ళాలన్నా ఇంతకుముందు ఏ అటెండరో సైకిలు మీద వెళ్ళేవాడు. ఇప్పుడెవరికేపని చెప్పినా "సార్ ఆనంద్‌గారూ! మీ బండివ్వండిసార్!" అంటే ఛస్తాడా?"

ఇదిలాగుంటే ఒకసారి హెడ్మాష్టరు కొడుకు రాయఘడ్ వెళ్ళాలని నాన్నగారు బండి అడగమన్నారని అడిగాడు. అనంతలక్ష్మి పిల్లలు ఇవ్వనని చెప్పమన్నారు.

కానీ ఎలాచెప్పగలడు? చెప్తే ఆ రోజు హెడ్మాష్టరు పరుశు రాముడయిపోడూ? నసిగి, నసిగి "పెట్రోలు లేదు. కొట్టించుకోవాలి. బండి కూడా బాగులేదు" అన్నాడు. అలా అనటం ఎంత పొరపాటు చేశాడో తరువాత తెలుసుకొన్నాడు.

తీసికెళ్ళిన బండి ఏరాత్రికొ ఇంటికి తీసుకొచ్చి పెట్టేశాడు. తెల్లారి లేచి చూసేసరికి ఇంకేముంది? ఒంటి కన్ను రాక్షసిలా ఒకే లైటు, గ్లాసెక్కడ తుళ్ళిపోయిందో? సీటు కవరు చిరిగి పది మందిచే రేప్ చేయబడిన అబలలా కనిపించింది. ఇవాళ హెడ్మాష్టరుతో తగువు పెట్టేసుకోవాలనుకొన్నాడు.

వెళ్ళేసరికి "ఆనందూ! ఏంటోయ్, బండంతలా పాడు చేశావ్? అక్కడికీ నువ్వన్నావట. బండి బాగాలేదని మావాడు చాలా ఇబ్బంది పడ్డాట్ట. వాడి ఫ్రెండుంటే, ఏదో బాగు చేయించుకొని వచ్చాట్ట" అని గిరీశమే ముందనేసరికి ఆనందు గొంతు తాడేసి బిగించేసినట్టయింది.

ఆ తరువాత ఒక నిర్ణయానికొచ్చాడు. లెక్కేసుకుంటే బండి కొని బోల్డు నష్టపోయాడు. షావు వాడికి చూపెడితే తూకానికి ఇచ్చీమన్నాడు. వాడి కాళ్ళూ, వేళ్ళూ పట్టుకొని 'దంచిందానికి బొక్కిందేకూడని' అమ్మేశాడు వచ్చిన డబ్బులు తీసుకుని.

ఆ తరువాత ఒక రోజు ఈవినింగ్ వాక్‌కు వెళ్తోంటే ఒక ముసలాయన గుర్రాన్ని నడిపించుకొన్తున్నాడు. ఎందుకో అతన్ని

పలకరించాలను కున్నంతలో అతగాడే" బాబూ! అగ్గి పెట్టె ఉందా?" అన్నాడు.

"లేదు తాతా! ఎక్కణ్ణుంచి వస్తున్నారు?" అన్నాడు.

"ఏటి చెప్తాను బాబూ! ఇది జాతి గుఱ్ఱం, అప్పుడు జట్కా నడిపేవాణ్ణి. నా యన్నదమ్ములూ, పిల్లలూ అందరూ నన్నొగేసినా ఈ దేవత నన్ను కాపాడింది. ఇయ్యాల జట్కాలు ఎక్కటం మానేసినారు. నీనా ముసిలోణ్ణయిపోనాను. నాంతిండానికే కష్టమైపోతన్నాది. ఇది జాతి గుఱ్ఱమేమో, దీనికి బాగా తిండిగావాలే. ఎవురైనా కొంటారేమోనని తీసికెల్లినా, కానీ హీనక్రయానికివ్వటం ఇష్టం నేక తీసుకొచ్చేస్తన్నాను" అన్నాడు.

నిజానికి దానిలో గుఱ్ఱంగుర్తులు పోయాయి. "అయితే ఎంతకివ్వాలను కుంటున్నావ్?" అన్నాడు.

"బాబు! దీన్ని గట్టిగా మేపితే మూడు నెలల్లో పది, పది హేను వేలోస్తాయి. కానీ, ఎయ్యిరూపాయిలికిచ్చేద్దామనుకుంటున్నా - అదీ దీన్ని మేపగలిగే వాల్లకే."

"పోని- నేనిస్తాగానీ, నేను దీన్నేం చేసుకోవాలి?"

"ఏం బాబూ! తమరు నాతో వస్తే పదిరోజుల్లో 'స్వారీ' నేర్పిస్తా ఇది చాలా మంచిది బాబూ" అన్నాడు. ఆ తరువాత ముసలి వానికి వెయ్యిరూపాయలిచ్చి గుఱ్ఱాన్ని కొనుక్కొన్నాడు. పదిరోజులు వరుసగా, గుఱ్ఱాన్ని నడపటానికి శిక్షణ పొందాడు. వారం రోజులు ఎవరికీ తెలీకుండా గుఱ్ఱమ్మీద షికార్లు చేశాడు. వెళ్ళిపోతున్న హెడ్మాష్టారుని చూసి కసిగా నవ్వుకున్నాడు. ఇప్పుడు హెడ్మాష్టారు మీద, అతని కొడుకు మీద, చుట్టు ప్రక్కల వాళ్ళ మీదా కసితీరింది. గుఱ్ఱం ఆనందరావు దగ్గర కొచ్చిన తరువాత కొంచెం కండ చేసింది కూడా నిజమే!

ఇంట్లో ఎవరికీ నచ్చకపోయినా ఆనందరావుకి తృప్తిగా ఉంది. సైకిలున్నపుడు కూడా ఎవరో ఒకరు ఎరువడిగేవారు. ఇప్పుడెవరూ గుఱ్ఱాన్ని ఎరువడగరు. ఇప్పుడు పెట్రోలు ఖర్చుండదు. లైసెన్సు బాధ ఉండదు. హెల్మెట్ అవసరంలేదు.

హెడ్మాష్టరు లిఫ్ట్ అడగడు. అంతేకాదు రెండు నెలలు దాటేసరికి గుఱ్ఱంకి మంచి రూపొచ్చింది.

ఇప్పుడు అందరికీ ఉపదేశం ఇస్తున్నాడు. "ఈ వాయు కాలుష్యాలు తగ్గాలంటే వాహనాలు వాడకం తగ్గించాలి. ఏక్సిడెంట్స్ తగ్గాలంటే కూడా వాహనాలు తగ్గించుకోవాలి! మన పూర్వ 'సంస్కృతి'ని పరిరక్షించినట్లవుతుంది! మళ్ళీ గుర్రాలు వాడండి!" అంటున్నాడు ఆనందరావు. ఆ సందేశం గిరీశంకి మాత్రం నిప్పులో ఉప్పులా అనిపిస్తోంది!